13440

పీఠిక.

భక్తరక్షామణి యను నీశతకము భక్తిరసప్రధానముగ నుండవలెనని యూహించి దాదాపుగా రెండేండ్లక్రిందట నేను పరిసమాప్తిఁ జేసితినిగాని తరుణముననే యిదిలోకసంచారముచేయఁ గారణాంతరములచే వలనుపడదయ్యె. శ్రీవిజయనగరం మహారాజా ప్రేరితమై యస్మద్విరచితమగు శ్రీసత్యవ్రత శతకమునుగూడ నేతత్పీఠికయందు వ్రాయఁబడినట్టుల శ్రీమహారాజావారు లోకాంతరగతులగుటచే నాయింట నిన్నాళ్లును దలచూపలేక డాగవలసివచ్చెను. ఈమధ్యను నాకును శ్రీ దేశోపకారి పత్రికాధిపతులగు మ॥శ్రీ॥ సత్తిరాజు సీతారామయ్య గారికిని దైవప్రేరణముచే లేఖామూలమున మాత్రమున సంఘటిల్లిన యధికపరిచయమునఁ దనప్రేరితమగు నీగ్రంథమును మహారాజప్రేరితమగు రెండవగ్రంథమునుగూడ నేకముఖముగా ముద్రాశాలనుండి బయలువెడలు నటుల సంకల్పించికాఁబోలుఁ బరమమిత్రులగు నాసీతారామయ్యగారికి నీవిషయమై యుత్తరప్రత్యుత్తరముల జరుపునట్లు దైవము నన్ననుగ్రహించి వారిచేఁగూడఁ జాలవఱకు సంగీకారపత్రిక నిప్పించియున్నాఁడు. ఈశతకమునందలి విషయములును శైలియుఁగూడ నిదివఱకు నస్మచ్ఛ్రేయోభిలాషియుఁ బరమాప్తులునగు మ॥ శ్రీ వడ్డాదిసుబ్బారాయకవివర్యునిచేఁజెప్పఁబడినశ్రీభక్తచింతామణియను గ్రంథములోనివానికన్న బహువిధములఁ దక్కువగానుండి యదిరుచిఁజూచిన వారికిదియంతగా నొకవేళ రుచింపకపోయినను దైవభక్తిని సూచించుటయే ముఖ్యోద్దేశముగాఁ దలంచి నేనొనర్చిన యీచిన్నిపొత్తమునుగూడ నార్యులుమన్నించి గుణగ్రహణపారీణులై దీనింగల లోపంబులక్షమించి నన్నాదరింతురని ప్రార్థించుచున్నాఁడ. ఈగ్రంథ ముద్రాపణమునకు నాకుసర్వవిధములఁ దోడ్పడిన శ్రీ సత్తిరాజుసీతారామయ్యగారికి సదాకృతజ్ఞుఁడనగుచున్నాను.

కాకినాడ
1902 సం॥

తురగా వేంకటాచలము.

రెండవ ముద్రణము

నేను ప్రచురింపబడిన గ్రంథము సత్యవతీశతకముతో కలిపిముద్రించియుంటిని. శ్రీసంతులు వారిచేరచింపబడిన భక్తరత్నామణి గ్రంథము వేరుగా ముద్రించవలెనని అనేకులు కోరియుండుటచే మాయుద్యమము గ్రంథకర్తలగు వెంకటచలం పంతులుగారికి దెలుపగా వారందుల కంగీకరించి సదరుపన్యాసముగల లేఖను ఇంగ్లీషు భాషతో వ్రాయించిరి.

ప్రియమయిన స్నేహితుడా!

మీారు దయతో వ్రాయించిన కార్డు చేరినది. అక్టోబరు అనంతరము మీకు దెలిపినవిధమున మనసుందరికొరకు సవలను వ్రాసి బంపుచున్నాను. ఇపుడించుక అస్వస్థతగానుంటిని అందువలన యేమియు వ్రాయజాలను. * * * సరోజిని గ్రంథముపై రివ్యూలు విపులముగా ఉండవలెను, బాగాచదివి వ్రాయుడు. భక్తరత్నామణి వీడిగా మీారు పునర్ముద్రణముచేయవచ్చును. సుభద్ర ప్రతులేవియు నాయొద్ద లేవు దయచేసి కొన్ని బంపుడు.

గుంటూరు.
26-7-1910

విధేయుడు
తురగా వేంకటాచలము.

ఈకార్డుచేరిన అనంతరము భక్తరత్నామణి అచ్చువేయుట కారంభించితిమి. కొంతపూర్తియగులోపలనే మామిత్రులగు వేంకటచలంపంతులుగారు కాలముచేసిరను దుర్వార్తవినవచ్చినది. అందుచే తద్విచారముచే ఈ గ్రంథమింతవరకు పూర్తిజేయలేకపోతిమి. వేంకటాచలము పంతులుగారి జీవచరిత్రము కొద్దిదినములలో వెలువరింప బ్రయత్నించుచుంటిమి.

ఇట్లు సజ్జనవిధేయుడు.

ది 28 అగష్టు 1911 సం॥

సత్తిరాజు సీతారామయ్య

శ్రీరస్తు

భక్తరక్షామణిశతకము

కృత్యాది.

శా॥ శ్రీవిజ్ఞానధురంధరాత్మక! జగత్సేవ్యా! జగత్కారణా!
భావాతీత! దయాసమేత! యమలప్రారంభ! యానందరూ
పా! విశ్వేశ! విధిజ్ఞ! సర్వజనహృద్భావజ్ఞ! మోక్షార్థదా!
జీవాధీశ్వర! దాసమానసనివాసీ! భక్తరక్షామణీ।

మ॥ కరమున్నేర్పుదలిర్ప వైణికులు ప్రజ్ఞావంతులై వల్లకీ
స్వరముల్ వీనుల నింపఁగా వినియటుల్ సంగీతమజ్ఞానుఁడౌ
నరుఁడుం బాడఁ దలంచురీతిని దె గ్రంథంబుల్లనేఁ బూనితిన్
వరకావ్యంబులు వేనవేల్ గనుచు దేవా! భక్తరక్షామణీ॥

మ॥ భయముంబొందెద మూఢతన్; మఱపులభ్యాసంబు నాకెప్డు వి
స్మయముంగొల్పెడు నీదుసృష్టి; సహవాసంబన్న పూజ్యంబు నా
వయసో చిన్నతనంబుజూడ నవకావ్యంబెట్లు నేఁగూర్తు నీ
దయయున్ లేనియెడన్! ననుంగనుమనంతా! భక్తరక్షామణీ॥

మనోవృత్తి

మ॥ ఒకకాలంబున నైహికంబు సుఖమంచూహించి ప్రేమించు; వే
ఱొకకాలంబున దుఃఖభాజనముగా యోచించిపోనాడు; నీ
వికలత్వంబెటు గల్గెనోమదికినుర్వీన్ సర్వలోకైకనా
యక! కాలాకృతివోలెఁ దెల్పఁగదవయ్యా! భక్తరక్షామణీ॥

మ॥ అతులానందకరంబులై విబుధసత్యార్థంబులై గ్రాలునా
తతపౌరాణిక కావ్యసంగతుల శ్రద్ధన్వీంచు వైరాగ్యసం

గతమైనస్మృతియంతలో మరలరాఁగ ద్వేషముల్బూను; శా
శ్వతవైరాగ్య మొసంగవే మతికినీశా! భక్తరక్షామణీ॥

మ॥ ఒకచోఁగ్రోధమునందపించు; మఱియుంకొక్కఁచో డత్యాశచే
వికలంబై చెడు; నింకొకప్పుడు సముద్వేలానురాగంబునన్
సుఖముంగోరును వేఱొకప్డు గడునీసుంబొందు నామానసం
బకలంకా! యిది యేమిచిత్రమొ మహాత్మా! భక్తరక్షామణీ॥

మ॥ నిమిసంబైనను విశ్రమింపదు నిశన్నిద్రారతింబోదు; కా
లముకూడన్ విషయైక సౌఖ్యమునఁ జాలందేలనూహించుఁ బా
పముఁబుణ్యంబను చింతయేగోనదు దుష్ప్రావిన్ మతింబట్టియో
సమవర్తీ! దగుశిక్షఁజేయుమిఁకనీశా! భక్తరక్షామణీ॥

మ॥ మతిచేనింతయుఁగాదు దేవ! యదికామక్రోధ మోహాదిసం
తతిచేఁదోడ్పడి యింద్రియంబులను నూతంగొంచు వర్తించెడిన్
వ్యతిరేకంబుగ నంతరాత్మకును; సత్యంబింతయున్; వీనిలో
క్షితిశిక్షాగ్రము లేవొనీవరయుమీ శ్రీ ॥భ॥

మ॥ జననంబొందవివేక మెల్లెడలనజ్ఞానంబునన్; దానిచేఁ
గననౌగా యభిమాన దుర్గుణము; రాగద్వేషరోషాదులే
పునఁబుట్టున్ మఱిదానఁగాన ననయంబున్ గావుమన్మానసం
బునుసజ్ఞానగుణాం బణంచుచు స్వయంభూ! ॥భ॥

మ॥ పరసస్యంబులమేయఁగా మఱిగియాపన్ బోవగాఁ గ్రుమ్మికా
పరికిన్ లొంగక సంచరించు పశువున్ బంధించి దండింపరే?
పరనారీధనవాంఛలందగిలి పాపంబన్న లెక్కింపకే
తిరుగున్మన్మతి; కట్టికొట్టుమనురక్తిన్ ॥భ॥

భగవత్సృష్టి.

శా॥ వారాశిన్ రవిరశ్మి గ్రాలునఁటనా పైనీరబాష్పంబులే
పారన్ మింటికిఁబాఱి వారిధరమై పర్వంగశీతానిలో

దారవ్రాతములావరించు నటనం తంగాదె వర్షాంబువుల్
జాఱుంగ్రిందికి నద్భుతాళి భవదిచ్ఛల్ ॥భ॥

మ॥ సమయంబించుక మీఱకుండ గగనస్థానంబునందోచున
ర్యముఁడుష్ణాకృతి నైదినంబును! విధుండాయానిశా వేళలన్
క్రమవృద్ధిన్ నిజశీత లాంశువులతోఁ గన్పట్టు! నిశ్చెన్ని? జీ
తము లేయిత్తువొ? ప్రేమమూలమొ? యనంతా! ॥భ॥

శా॥ ఆరంభుండవు సర్వశక్తులకు నాకాధార! మాయాగుణ
ప్రారంభంబున సృష్టిఁజేసితివి విశ్వంబెల్ల నాశ్చర్యమా
నీరీతుల్ పరికింప నెందయినఁ దండ్రీ! కానిచోశుక్తిలో
నేరీతిన్ బ్రభవించుఁదారము కృపాబ్ధీ! ॥భ॥

మ॥ ఒదవున్ స్వర్ణమునుండి కంకణముఁగే యూరంబుహారంబునం
గదమున్ బెక్కునగల్ కళాదుఁడొకఁడే గావింప; సంద్రంబు నీ
రదమున్ జంతువులెన్ని యోయిఁక నుజిత్రంబుల్ మహామాయచేఁ
గదనీవొక్కఁడవే సృజించితివి వీకన్ ॥భ॥

మ॥ మనుజుంబోలు మనుష్యుఁడింకొకడు సామాన్యంబుగా సృష్టిలోన్
గనరాడెంతయొ కొంత భేదమునుగా నన్యచ్ఛునంగంబులన్
స్వనమందున్ గుణమందు నట్టులె గదా? సర్వేశ! నీవెట్టులీ
జనులన్ జంతువులన్ సృజింతివొ యిచ్ఛన్ ॥భ॥

శా॥ వాసార్హస్థలముల్ ఫలాగచయముల్ స్వాదూదకాఢ్యాపగల్
గోసంతానములున్ సుమంబులనిలాంకూరంబులున్ వహ్నియున్
నీసంసారముకై సుఖోదితమతిన్ నిర్మించినా వాదియం
దోసర్వేశ్వర! యిచ్ఛవచ్చినటులో హా! ॥భ॥

శా॥ చంద్రుండే పెనుదివ్వె; భాస్కరుఁడెయుష్ణత్వంబు; తేజంబు ని
స్తంద్రుండైన హుతాశనుండె; సకలైశ్వర్యంబు లుద్యత్ఖనుల్
సౌందర్యంబుసమస్తవస్తుతతి; విశ్వంబే భవద్గేహ మా

నందంబయ్యెడి నీకుటుంబమును గాంచన్ భక్తరత్నావళీ!

మ॥ ప్రసవాంతర్మకరంద బిందుతతిగూర్పం జాలు చాతుర్యమా
రసముఁ దాచఁగఁ జిత్రచిత్రగృహనిర్మాణప్రవీణత్వమీ
వనవృక్షేమును దేనిటీగలకు నేలా నేర్పినావయ్యా! సం
తసముం గూర్చు భవత్కృతార్థముల నంతా! భక్త॥

శా॥ నీయందే ప్రభవించుటల్; పెరుగుటల్ నీయందే; నాశంబునున్
నీయందే; గుణభావ సంజననముల్ నీయందె; జ్ఞానంబునున్
నీయందే; యిందురాజిదైవగుణమున్ నీరేజమిత్రాబ్జులున్
నీయందే; మఱివేఱె లేదు గద తండ్రీ; భ॥

శా॥ ఘోరారణ్యములున్ నదీనదములుం గోత్రంబులుం నిర్ఝరీ
వారంబుల్ ప్రముదైక జంతువితతుల్ పక్షీంద్రసంతానముల్
సాహోదంచిత మూలికావళి భవచ్ఛక్తిన్ రచింపంబడెన్
ధారాళంబుగ మర్త్యకోటికయి నాథా! భ॥

శా॥ భూమింబుట్టుసమస్తవస్తువులకున్ మూలంబవీవౌటనో
స్వామీ! నీయుదరంబులోన నిముడున్ సర్వంబు; నిట్లుండినన్
దోమన్ బోలెడి సూక్ష్మవస్తువులయందుంగూడఁ గాన్పింతు వీ
వేమందున్ భవదీయచిత్రములు తండ్రీ! భ॥

మ॥ తవులంజూచుచుఁ గన్మెఱింగియడవిన్ దాజాలమున్ విప్పిజం
తువులంబట్టఁగఁ బన్నుఁగాని పడఁడందున్ లుబ్ధకుం డెప్పుడున్
భువిమాకున్ భవదీయకల్పిత జగంబుల్ సంకెలల్ గాని యో
భువనేశా! యవి నిన్నుఁదాకు నెలవంబున్ ॥భ॥

మ॥ దోసగుల్ జేసియొకండు రేఁబవలు ఆర్తుండౌచు జింతించు; సం
తసమెల్లప్పుడుఁగూర్చికొంచు నయవిద్యాబుద్ధి వేఱొక్కఁడిం
పెసలారున్ భువి; నీవిలాసములు కావే యివ్వి! హర్షార్తులా
రసిచూడన్ దమకీకందుకము లౌరా! ॥భ॥

భగవన్మహిమ.

మ॥ కలఁగాన్పించు విచిత్రవస్తువులు లెక్కల్మీఱి నాకంటికిన్
ఫలసూన్యంబుగ దాకనుల్విడఁగ; స్వప్నంబింతయయ్యెన్ సరే!
కలవాణుల్ దలిదండ్రులాదిగల జాగ్రద్దృశ్యవస్తుల్ సహా
పరిశయంబొందు నదేమిమాయయొకొ దేవా! ॥భ॥

శా॥ ఆలుంబిడ్డల యన్నవస్త్రములకై యార్జించు కర్తంబలెన్
గాలప్రాప్తిని జీవరాసులకు భక్ష్యంబుల్ దయాస్వాంతతన్
వేళందప్పకగూర్తు వీవుగదతండ్రీ! కానిచోఁ జిన్నతా
బే లేరీతిజలంబులం బ్రతుకు నుర్విన్ ॥భ॥

మ॥ ఇదిగో బెల్లమటంచు బిడ్డనికిఁ గ్రీడేచ్ఛన్ గనంజేసి త
న్మృదుహస్తంబుల నందుకోఁదివుర దానిన్ బైకి పోనెత్తి దిం
పుదృఢాత్మంబలె వ్యాత్పథంబున సుఖంబుల్ జూపినేఁగోరఁగాఁ
బ్రిదిలంజేయుదువేమి హేతువో కృపాబ్ధీ! భ॥

మ॥ తనబిడ్డల్ సుఖనిద్రఁజెందువరకున్ దాజోలలంబాడి వె
న్కను నిద్రాగతగాదెతల్లి! సతమున్ గాపుందు నేవారికిన్
అనయంబున్ గనిపెట్టెదీవు సుఖనిద్రాహారము ల్మానినీ
జనులకై లోకగురుండవౌటఁ బరమేశా! భ॥

శా॥ రాజుస్వేచ్ఛినచో ధనంబొసఁగు రారాజున్ గనంజాలినన్
రాజుంజేయఁగనోపుధాత్రినధికారప్రాభవం బింతయే
భ్రాజన్మూర్తి ధనాధికారి! నినుసంప్రార్థించుచో నీవెస్వా
రాజ్యంబు త్వదీయభక్తులకు నారా! భ॥

శా॥ ఎంతల్ జూచిన నేరివేడినను దానెంతేసి యుద్గ్రంథముల్
సంతల్ చెప్పిన వేదభాష్యములు భాస్వద్గీత సూత్రార్థవే
దాంతంబెంత పఠించినన్ దెలియునే యాహా భవత్సృష్టి యు
గ్యంత్రంబెట్లు లిఖించినాడవు మహాత్మా! భ॥

మ॥ ఉదయంబౌ మనదాత్మచూడములు కొక్కోయంచుఁ గూయంగ రేల్
నిదురన్ మున్గెడు వారలేచుగతిఁ దండ్రీ! నామనంబజ్ఞతన్
దదపచ్చింతదొఱంగి యుండునపుడంతస్సాక్షి నీయాజ్ఞలన్
జదువన్ జ్ఞప్తికిఁ దానమైమరలు నీశా! ధ॥

మ॥ కనలుల్ ముందుకు ముందుకుం జనుచు; వెన్కన్ లాగనక్కే గడిన్
వదనంబూ చెడుఁ దిప్పునట్లు మరి దేవా! బొమ్మ; యారీతినే
గద మేమున్ గదలింపఁగాఁగలమె నీకర్తృత్వముల్ లేనిచోన్
బదమైనన్; భవదాజ్ఞ యబ్బుగము జుమ్మా! ధ॥

మ॥ ప్రమదాబ్ధింబడి తేలువాని విపులాపద్గ్రాహదష్టాంగు గా
సమయంబారసి చేసి యాపయిని దుశ్చారిత్ర నక్రంబుచే
నములం బెట్టి పదంపడిన్ బ్రమదరత్నంబిచ్చి నహ్వాంతువీ
వమలా! నీపనులెంతొ చిత్రములుగావా? ధ॥

మ॥ బడిపంతుల్ దమముందు నిల్చి కఱపన్ బాఠంబులన్, బాలకుల్
గడు శ్రద్ధన్ వినుచున్నటించి పిదపన్ గర్వాబ్ధి వర్తింతురే
ప్పుడు నీరూపముఁ గాంచకుండి యులవంబుల్ మేము నీయాజ్ఞలన్
గడువన్ జంకెద మేమి చిత్రమొ యనంతా! ధ॥

భ గ వ త్సే వ.

॥మ చనవీకున్నను దండ్రిచాయకును స్వేచ్ఛం బోవుఁ బుత్రుండు; పెం
జనవుం బొందలభించినన్ నృపసమక్షంబెంత కష్టంబు భృ
త్యునకున్! గానన పారవత్సల తమద్దోషావళిం బాపు నిన్
దనయుంబోలె సమాశ్రయించెద ననంతా! ధ॥

శా॥ తానంబాడినతోనె దేహమలినత్వం బెల్లఁ బోనేర్చునే?
నానాంగంబుల నోపిక న్నలువకున్నన్; మానసంబందునన్
నీనామోచ్చరణంబు చేత నఘముల్ నీతోనె పశ్చాత్స్మృతి
జ్ఞాపంబించుక లేకయున్న పరమేశా! ధ॥

మ॥ నినుసేవించుటయందభిజ్ఞులు ధృతిన్నిన్గూర్చి బోధించువా
రినినాలించుట యందనంతము జగన్నిర్మాణ మాయాగుణ
ప్రణుతిన్ జేయుటయందు వేదహితధర్మవ్యాప్తి నామానసం
బనువర్తించుటయందు శ్రద్ధదయనిమ్మా! ధ॥

మ॥ తలపన్ శాంతులఁ దల్లిదండ్రులమహా ధర్మాత్ములన్ జ్ఞానులన్
లలితప్రోన్నత సత్స్వభావులఁ గులాలంకారులన్ దైవ మూ
ర్తులదైవజ్ఞులదేవతా ప్రవరులన్ దోరంపుభక్తిన్ మన
స్థలిఁబూజింప ననుగ్రహింపవె మహాత్మా! ధ॥

శా॥ చేతంగోంచు స్థలాంతరంబులకు నిశ్చింతన్ జనుండేగుచో
నూతంగట్టుసహాయమై యతని రేయుంబ్రొద్దురక్షింపదే
పూతాత్మా! యిహలోకయానమున నేఁ బోవంగ నిన్నమ్మితిన్
నాతోడై దరిఁజేరు దాఁకఁగనుమన్నా! ధ॥

మ॥ పగటన్ జేసెడు కార్యముల్ మరల స్వప్నంబందుఁ గన్నట్టులీ
జగతిన్ భక్తిరసాగ్రగణ్యుఁడయి సంసారేచ్ఛలం బాసి ఏం
తగఁ ద్వత్సేవ నొనర్చుభక్తునికిఁ దత్స్వర్గముల్ దోఁచవే
జగదీశా! మరణించువేళ మరలన్ సద్భక్తరక్షామణీ॥

మ॥ అమృతాహారము రోగికిన్ ప్రబలజాడ్యంబైనఁ బోఁగొట్టురీ
తి మనుష్యాళికి నీదుసేవ నమసీతిన్ దుర్జనత్వంబుఁ బా
పముఁ గ్రోధంబును నాదిగాఁగల మహాపస్వర్గముల్ మాన్పెడిన్
అమలా! నిన్నెదఁగూర్చుటే పనిగదయ్యా! ధ।

శా॥ శేలన్నిద్దురకేగువేళ నినుఁబేర్మిన్ ధ్యానముం జేయను
ద్వేలానందము పుట్టుఁ నంమలకుఁ గాదేలోని సంతాపముల్
దూలున్నీటయి; దానఁగల్గుమఱపున్ దోడ్తోననిశ్చింత, ని
ద్రాలాభంబుబదంపడిన్ విబుధవంద్యా! ధ॥

శా॥ కూడున్ బట్టయొసంగు స్వామి కెపుడెగ్గల్ మూషనోయుంచు
ద్రోహై శ్వానము చుట్టికాచుఁ గదతోడ్తోనుండి యవ్వానినిన్
జోషణసర్వ మనుగ్రహించు నినునెచ్చోఁ గొల్వఁ డెవ్వాఁడిలన్
గాఁడే తత్కృపవాఁడు కుక్కకకలంకా! భ॥

మ॥ ధరపై మొల్చిన మొల్కచిన్నదగుటన్ దాగౌరవం బొందునే!
గిరిపై మొల్చిన మొల్క వ్రాలె మహిమాకీర్ణాత్మ! యౌన్నత్యము
నరుఁడొందంగలఁడే స్వతన్త్రగుణ సంబంధంబునం దేవ! నీ
కరుణం బొందిన వానిఁ బోలె నకలంకా! భ॥

మ॥ అమలుండై వెలుగొందనీ విశదవిద్యాపూర్ణుఁడై యొప్పనీ!
రమణీ మోజ్వల మూర్తియై చెలగనీ ; రారాజుగానీ గుణో
త్తమ! నీపాదపును గోరఁడేని వృధగాదా వానిజన్మంబు శాం
తము లేనట్టితపస్సుఁబోలెఁ బరమాత్మా! భ॥

మ॥ భవదీర్ఘామయ సంచితౌషధము దృష్ట్యదృష్టజన వ్రాత సైం
ధవతీక్ష్ణోగ్రఖలీనమున్ విబుధమందారంబుఁ బాపాటవీ
దవఘోరాగ్ని; విపత్పయోధితరి; యంతశ్శత్రు మేఘానిలం
బవుగా నీచరణాబ్జ సంస్మరణ మీశా! భ॥

శా॥ స్వాసక్తంబగు మానసాంబురుహమున్ సంశుద్ధిఁగావించి తా
నాసల్పీఠిశివసద్గుణానుకథనంబంమున్ బ్రతిష్ఠించి య
భ్యాసంబెప్పుడు చేయు భక్తునికి దేవా! యూరకే పోవునే
నీ సేవల్ బహుళార్తి దూరములు తండ్రీ! భ॥

మ। స్వజనంబున్ బరులున్ బథశ్రమ గృహద్వారంబు నందుండఁగ
యజమానుండు నిజాప్తులంగొనుచు బోనన్ దృప్తులంజేసి, త
త్కుజనంబున్ విడనాడు నట్టుల నయోగ్యున్నీవు బోనాడి యో
గ్యజనాళిన్ గడు నాదరింతువు గదయ్యా! భ॥

మ॥ జ్వలన జ్వాలల కన్న నర్కశత తేజస్ఫూర్తి కన్న కా,లయో
జ్వలనీరంధ్రి పయోదసంచలిత శంపాపంక్తి కన్న కాయా
కుల మైతీక్ష్ణ తరంబగుం జుమి భవత్క్రోధా విలాక్షి ద్వయం
బలఁతుల్ జేయు నకార్యముల్ గనఁగ దేవా! భక్తరక్షామణీ।

మ॥ మనసుంబట్టియె బాహ్యవస్తు గుణసంబంధంబు రాజిల్లుఁగా
వునమన్మానసమందనారతము దేవున్నిన్ను ధ్యానించు వి
న్ననువున్ గూర్చితి వేనినిన్నుఁ గనుమన్ బాహ్య ప్రపంచంబునఁ
దనయంబున్ గరుణింపు మీవరము దేవా! భ॥

మ॥ ఇదినాదయ్యదినీదియంచు జగమందేర్పాటు తోడన్ జరిం
చెద దేహంబును బంచభూతములు రక్షింపంగ; నాతత్త్వముల్
ఛెదరన్ నాగతి నాయహంకృతియు నాచిత్తంబు నేమౌనొయో
సదయా! నాకెఱుగింప వేడెద మహేశా! భ॥

మ॥ నినునెట్టుల్ భజియింపఁ గావలెనొనే నేరంగదాతంక్రి! నా
మనవుల్ నీకనుకూల మోవికటమో మాయయ్య! చెప్పంగదే!
యనుకూలంబగురీతిఁదెల్పుటయె కాకానీతి నాకెట్లుసా
ధనమౌనోయదికూడఁ దెల్పవె మహాత్మా! భ॥

సానుతాప ప్రార్థనము.

శా॥ అండప్రస్థితమైన జంతువిహ లోకాలోక నవ్యాప్తి ను
ద్దండప్రక్రియ నుద్గమింపఁదగు యత్నంబూను నట్లేను బ్రి
హ్మాండంబందున మాయమై మునిఁగి నేడాసింతు వెగ్గేగనీ
యండన్నుమ్మి సముద్ధరింపవె మహాత్మా! భ॥

మ॥ కనువారుండిన నెత్తుకో శిశువు పెన్గాటంబుగా నేడ్చెడిన్
వినువారుండిన శాంతికై యొకరుఁడు ద్వేలంబుగాఁ జెప్పెడిన్
దనయార్తుల్ మరిసాక్షి శ్రోత, జగదాధారుండవుం గాననే
నినుధ్యానించెదఁ జెప్పికొందు నిఁక గ్లానిన్ భ॥

శా॥ నాలోనుండు దురాపత్తాపముల నెన్నంజాలనో తండ్రి! నీ
ప్రేమాలన్; దేవ! మహానుభావ! యని కేల్మోడ్తున్ సదా! తండ్రినై
యాలాపంబులు రానిబిడ్డబలె నాయర్ధంబు లెల్లన్ గృపా
లోలత్వంబునఁదీర్పవే యదియ చాలున్ భ॥

శా॥ నీతీరుల్వరికింప శక్తుఁడనెతండ్రీ! తెల్పు మేకాంతముల్
నాతోడన్; భవదాశ్రితుండ; మఱిప్రాణముంగోరితిన్
నీతోడేసుమి; నానుడుల్ నిజముసూ; నిత్యంబునీవాఁడనే
పూతాత్మా! యిదినీవెఱుంగవె స్వయంభూ! భ॥

శా॥ ఈవేతల్లివి; తండ్రివీవె; గురువీవే; బాంధవుల్ నీవె; నా
కీవే సోదరులున్; ప్రజావళియునీవే; జాతివర్గంబునున్
నీవే; సర్వమునీవెయంచు మదిలో నేనమ్మియుంటింగదా
రావే కావవె బ్రోవవే యఘవిదూరా! భ॥

శా॥ పాపాత్ముండవు నీకుదివ్యకృపఁజూపన్ రాదటంచంటివా
లోపంబౌఁజుమి నీదుకీర్తికిఁ గృపాళుత్వం బదేలాయికన్
బాపఘ్నా! పితరుల్ సుతాళి విడువన్యాయంబె యజ్ఞానులం
చాపైబ్రోచెడు వారలెవ్వరిఁక నీశా! భ॥

మ॥ అరుదౌమోక్షనిధానము న్వెదకఁబో నజ్ఞాన పుంజీకటిన్
సరణింగానక మోసపోయిపడితిన్ సంసారకూపంబునన్
నిరయాధోభువి నందకుండఁగ దయానిశ్రేణిచే నన్ను స
త్వరరక్షింపవె! యుద్ధరింపవె! మహాత్మా! భ॥

మ॥ సలిలంబల్పముగల్గు పెంజెరువుమత్స్యంబట్లు సంసారమం
దలిస్వల్పంబగు సౌఖ్యమున్వలచి కట్టా! మున్గితిన్ దానిలోన్
వెలిరానేర భవత్సహాయమిఁకనుర్విన్ నాకు లేకున్న నీ
యలఘుశ్రీయుత హస్తయుగ్మమును నిమ్మా! భ॥

మ॥ వనమందత్యుగ్ర భీకరంబులగు సత్వంబుల్ చరింపంగ నీ
కనుదాఁ బెంచెను గోవునుంగొని యటన్ గాపాడయత్నించు స
జ్జనిబోలెన్ ధృతినింద్రియాళి నడుమన్ జొప్పించితిన్ మనత్మిన్
గనవే! భారమునీదెసూ! యికననంతా! భ॥

మ॥ ఒడలెల్లంబడి చీడపేల్గలుపఁ గుయ్యోయంచుఁ బెన్బాధచే
మెడనిర్వైవులఁ ద్రిప్పుచున్ విసుగుచున్; మిట్టాడు లేదూడకై
వడినార్తుల్ మదిఁబీల్చిపిప్పియొనరింపన్ నీదయంగోరి నీ
జడిసైనేఁ జరియించెదం జగతిఁ దండ్రీ? భ॥

మ॥ అమలోదారవిశేష భక్తిగత సత్యాధ్యుండనైనన్ ననున్
నిముసంబందున దుర్బలేంద్రియతతుల్ నిర్జించెదున్ బల్మిస
ర్పమునుంజీమలఁ బోలెఁ గాననిక మత్పతంబునందుండియీ
సమరంబందు జయంబొసంగవె మహేశా భక్తరత్నామణీ।

మ॥ సకలప్రాభవ మూనినైజ మహిమాసంపత్తిఁ బూర్ణుండవై
యకలంకక్షత లీలమై జలములయ్యా? ద్రిప్పుచున్నావు నీ
కొకటానష్టియుమారునుంగలదె? కుయ్యో! యింకమామీఁదదో
షకళకంబులు వెంచి నొంచుటదిలెస్సా భక్తరత్నామణీ॥

శా॥ కూడంబాఱుచు నేడ్చుబిడ్డఁగని తాఁగోంపించినన్ బోకవె
న్నాడంజూచుచు మాత జాలివడిరారా! యంచుఁ బాలీయదే!
వాడున్ శోకముమానఁడే! యటులనీవానిన్ననున్ బ్రోచినా
గోడుల్ మాన్పికృపారసంబిడవె నాకున్ భక్తరత్నామణీ॥

శా॥ ప్రాణాపాయముగల్గె బాల్యమున నర్ధప్రాణభంగంబుసం
ధానంబయ్యెను యౌవనంబున జలాంతర్మగ్నతన్నాకునో
నానాస్థావర జంగమాత్మక! భవన్నవ్యాను కంపాదృఢ
ద్రోణుల్ దప్ప మఱేఁగాచె ననునందున్ భక్తరత్నామణీ॥

మ॥ జడతన్ లోకమునం జరించుతఱి సంసారాహిదష్టుండనై
వెడలం జిమ్ముమనోట నార్తినుఱుగుల్ వేతేఱఁగన్ లేరునా
యిడుమల్ మాన్పఁ జికిత్సనాకిడి విషాహిం జంపి నన్దేల్పవే
పడలేనయ్య విషోగ్రబాధ లిటు దేవా! భ॥

శా॥ ఆపద్బాంధవుఁడన్న పెన్బిగుదు దేవా! నీవె కాకొంటి వీ
వాపత్కాలమునందుఁ దేల్పఁదగు సాహాయ్యంబు నాకీయమిన్
నీప్రఖ్యాతికి భంగమౌఁగనుకఁ దండ్రీ! దానిఁగాపాడ నా
ప్రాపై యుండి మదార్తిదీర్పు మఘుమారా! భ॥

మ॥ తనువుం దాల్పనిఁకేల ఘోరతరసంతాపత్రయాగ్నిన్ మనం
బనిశంబుం బడి వేగుచున్నది మహాత్మా! భస్మమానే మొనీ
యనుకంపామృతవృష్టిచే వడిగఁ జల్లార్పంగదే రాగదే
ఘనతాపంబడగించి పోఁగదె కడంకన్ భ॥

మ॥ ఎటనున్నావో మహానుభావ! ప్రియమే దీయట్లు భక్తుండు సం
కటముం బొందుచునున్న వాఁడు సకలాంతర్యామి వందుర్నినున్
గట! కారుణ్యము లేదో! నా మొఱలు నీకర్ణంబులం జేరవో
యెటులీ దుఃఖపయోధి దాటుటలు తండ్రీ! భ॥

మ॥ కనుమీ కొండలఁబోలెఁ బాపములు లెక్కన్ మీఱుచున్ బెర్గుటల్
వినుమీ మద్బహుళార్తితాపములఁ దాల్మిన్; వానిసత్యమ్ముగాఁ
గొనుమీ! నెమ్మనమందు వత్సలత నాకుం జూపుచున్ భీతిలే
దనుమీ రమ్మనుమీ సమీపమున కీశా! భ॥

శా॥ రేయిం జీఁకటి, గాలి, వానమొఱు దారిన్ గానమిన్ భీకరా
పాయస్తుండగు నధ్వనీనునకు దీపం బట్టు లిక్కట్టులన్
దోఁయంబడ్డజనుల్ నినుం దలఁచుచోఁ దోడ్తోన నవ్వారికిన్
సాయంబౌదువు గాదె నీవనయ మీశా! భ॥

మ॥ శరణంటిన్; స్వకృతాపరాధములు లక్షల్ కోటులంటిన్; మహా
దురితాక్రాంతుఁడవంటి; నిన్నుఁగననెంతో సంతసంబంటి; నా
మొఱలన్ వేవిని బ్రోవుమంటి ననయంబున్; నాకనాథూసపున్
మరణంబ్మున్ దయసేయుమంటిఁ బరమాత్మా! భ॥

అభీష్ట ప్రార్థనము.

మ॥ కొమరొప్పారమదీయ నిర్మలమనఃకోదండమందున్ శివ
ద్విమలానందదనామశాస్త్రముల సధింపించి కామాది ష
డ్విమతాళిన్ జగదాహవస్థలిని నేవేన్నాడి శిక్షించుచో
నమలాత్మా! పయికాపుకాయఁ గదవయ్యా! భ॥

మ॥ దురితవ్యాప్తము నామనంబయిన నేదో మోక్షసంపాదనా
భిరతిప్రాప్తి ననుగ్రహించి సతమున్ శోభింపుమెట్లంటివా?
పరమక్షార జలాతినింద్యమగు కూపారంబునన్ స్వాదువా
ర్ఝరి మొల్పింపవె? నేత్రపర్వముగ నీశా! భ॥

మ॥ పరదేశంబున నొక్కకార్యమొనరింపన్ బోవు మర్త్యుండు దా
నరుదౌసౌఖ్యము లొందుచున్న నిజగేహంబున్గ వనంబోవఁడే
మరలన్; నాకెనువీయిహార్థసుఖ సంపద్భోగముల్; జేర్పవే
స్థిరమైవెల్గు భవత్పద స్థలిఁగృపాబ్ధీ! భ॥

మ॥ మొదటన్ జన్మమునెత్తి గర్భనరకంబుంబొంకుఁ బ్రత్యాత్మయున్
దుదకున్ స్వర్గమొ నారకస్థితియొ యేదో ప్రాప్తమౌ నందుర
య్యాదిలోకంబునఁజేయు కార్యగతి నేదైనన్ ఫలంబేమియున్
సదయా! గోర; మదాత్మ నీదిసుమి యీశా! భ॥

శా॥ మేలుంగీడునెఱుంగ కర్భకుఁడొగిన్ మృద్భక్షణోద్యోగ దు
ష్కేళీసక్తుఁడుగాఁగఁ దండ్రికని గాసింజెంది మేల్దెల్పి భ
క్ష్యాళింగొమ్మని నేర్పినట్లు దురిత వ్యాకీర్ణమా మన్మతిన్
శ్రీలా! సద్గతికిన్ మరల్పుమికఁ దండ్రీ! భ॥

మ॥ అధికద్రవ్యముగల్గునాతనిఁ గుటుంబాధారుఁడౌ నంచు దు
ర్వ్యర్థమనుకొండు నిశాదినంబులను సేవాయత్తుఁడై కొల్వఁడే?
పృథులోకోత్తరమూర్తి! మోక్షపరమశ్రీవాట నిన్గొల్తుము
క్తిధనంబిచ్చిమదాత్మఁగావు మనురక్తిన్ భ॥

మ॥ సవినోదంబులు మానవాళికి భవత్సామర్థ్య సంసృష్ట వ
స్తువితానంబు భవన్మహాజ్ఞలను నెచ్చోమీరినన్, గానిచో
నవినోదంబులు జువ్వెగావున మహాత్మా! నన్నునీ యాజ్ఞలన్
మిపులం జేయక బ్రోవవేడెదను నెమ్మిన్ భ॥

శా॥ నాకుంబూర్ణ మహోపకారములనంతా! జేయు మెల్లప్పుడున్
నీకుంబూర్ణయశంబు గావలయు నేనిన్ నమ్ము మెట్లంటివా;
సాకల్యంబుగ నీగుణంబులను నిచ్చల్ వర్ణనల్ జేసి సు
శ్లోకాళిన్ రచియించి చాటెదఁగృపాళూ!

మ॥ అనుగుం బుత్రికులెందరున్న జనకుండజ్ఞానుఁడౌ పుత్రునిన్
గనిజాలిం గడునాదరించి సతమున్ గాపాడడే వానినిన్
జనకా! పామరుజ్ఞానశూన్యుని ననున్ సామీప్యమందుంచి నీ
వనయంబున్ గొఱగామిలేక గనుమయ్యా! భ॥

మ॥ అమలోదార మనస్థలంబునను నూహాబీజముల్ నాటఁ బా
పము చిత్రింబుగఁ బండె; నేనను భవింపం జాలమిన్ బర్వతో
పములై నిత్యము పెర్గుచున్నయవి దేవా! నీదయా శాతవ
జ్రములన్ భిన్నము జేయుమయ్య పరమేశా! భ॥

మ॥ అనఘా! నాయొనరించు పాపములసంఖ్యాకంబులే యైనఁదో
ల్గనులెల్లం గననేర్చునే విబుధపాలా! నీకనుల్బ్రోలెఁగా
వున సర్వాఘవిమోచనార్థినయి రేపుల్మాపు గేల్మోడ్పుత భ
క్తి నితప్పుల్ సరిగాన దండమున నెంచున్ భ॥

శా॥ మాయాస్వీకృతజగంబుఁజూచుటకొ దుర్మార్గంబుఁగైకొంటకో
ఓయయ్యా! ననుబంపినావిచటకే నుండంగఁజాలన్మరిన్
మాయాతీతము నిర్గుణావహము నిర్మాలిన్యమున్ శుద్ధమా
నీయింటం బడియుండనిమ్ము ననుఁదండ్రీ! భ॥

మ॥ ఫలమన్ భ్రాంతియొ వేఱికేదియొ జనింపన్ దీపముంబుష్పాలి
త్కలికన్ జేరినఁ గాచపాత్ర బ్రతుకంగాఁజేయదే యద్దమై
బలుసంసారము మోక్షదంబని మహాభ్రాంతాత్ముఁడై యున్నన
న్నలమిన్ బ్రోవదె నీదయారసము తండ్రీ! భ॥

మ॥ అరుగన్నీడల దావనీరముల శూన్యంబౌ యెడారిన్ దయన్
దరువల్ల్యంబవు లోక యొక్కయెడఁ బాంధశ్రేణికిం గూర్పవే
సరవిన్నిశ్చల భక్తిహీనమగు సంసారంబునందుండనా
కరుదౌభక్తిగుణంబొసంగవె మహాత్మా! భ॥

మ॥ కలిమిన్ బొందినఁ బొందకున్నఁ గడుదుఃఖంబేగదా సంసృతిన్
కలిమిన్ బొందినఁ బొందకున్నఁ సౌఖ్యంబొందు నిర్వృత్తినా
కు లభింపంగ ననుగ్రహింపవె మహాఘోరామితాపత్సము
ద్రలసద్ద్రోణి! భవార్తితారక! యనంతా! భ॥

మ॥ వనధింబోయెడు నావకుంగలుగ సద్వాయు ప్రసారంబుమా
ర్గణమట్టుల్ బరతెంచుచున్ వడిగడా గమ్యస్థలింజేరున
ట్లనఘా! సంసృతిలోఁ జరించునను నీవవ్యాజకారుణ్య భా
వనచేఁ జూడఁగఁ గందు సద్గతిని దేవా! భక్తరక్షామణీ॥

మ॥ ఘనదీరంబునగాధమౌనదిని మార్గస్థుండు నిర్భీతివం
తెన మూలంబున నుత్తరించి యవలం జేరంగ గమ్యస్థలం
బనఘా! యట్టులె నీదయామహిమ హేయంబైన సంసారమున్
జనఁ గా ద్రోసిబిరానఁ జేరెదనికన్ సద్భక్తరక్షామణీ

శా॥ పున్నెంబన్నదియేమి నేనెఱుఁగమిన్ బూర్ణంబుగాఁ బాపమే
యన్నా! చేసితినంచెటుల్ నుడువుదున్ హా సర్వలోకాధిపా
యెన్నన్ బాలును నీరు నేర్పరచు హంసేంద్రంబటుల్ తండ్రి నా
పున్నెంబుం దురితంబు నీవెఱిఁగి దెప్పన్ భక్తరక్షామణీ॥

శా॥ ఆలుం బిడ్డల తీపి చేత భగవద్వ్యాపారముల్మాని స్త్రీ
లోలత్వంబున నుండునాతఁడు కృపాలోలా! వయోవృద్ధుఁడై
కాలుం జేయి మెదల్పలేనితరి నిన్ గాంచంగ నూహింపఁగన్
వీలా! వెఱ్ఱితనంబుగాక యదియుర్వీన్ భక్తరక్షామణీ॥

మ॥ కలిమిన్నమ్మను గేహసంజనిత భోగంబుల్ గనంజాల! నే
చెలిమిం గోరను బంధువర్గముల నాసింపన్ మనోవాంఛలన్
గలతం బొందను దేహదార్ఢ్యమును లెక్కన్ సేయనుంతైన మ
ద్బల మీవే యనినమ్మి యుంటిని మహాత్మా! భక్తరక్షామణీ॥

మ॥ పటుకావ్యంబును బాలకుండు పఠియింపన్ విప్ప నెన్నో కతల్
పుటలంగన్పడి దాని మాయ నవియున్ బొత్తంబులోడాగవే
యటులన్ జాగ్రదవస్థఁ బుట్టి మదిమాయంబొందు సంకల్పముల్
కట! స్వప్నంబున! నోగులన్ జెరుపుమింకన్ భక్తరక్షామణీ॥

మ॥ ధూళిన్ మాసినబట్టఁగట్టుఁ జనతేఁ డెంతో సంతసంబొందఁడే
జాలింగూఁకుచు నెవ్వరేనమలవస్త్రంబిచ్చుచోఁ దాల్చఁగన్
వీలుం దప్పియ విద్య చేఁజెడిన వ్యాద్వృత్తిన్ దయంజూడు వి
ద్యాలాభం బొడగూర్చి హర్షమది బొందన్ భక్తరక్షామణీ॥

మ॥ అనుకూలంబుగఁ దన్ను నిత్యమును మాయామాత బోషింపనా
మనసీయైహికవాంఛలన్ మఱిగి శుంభత్కేళినై యుంటి నే
డనఘా! యేమొకో తల్లియన్న నిహసౌఖ్యంబన్నఁ దారోసి యో
జనకా యంచును గాంచు నీశరణమీశా! భక్తరక్షామణీ॥

మ॥ నెలవున్నట్టి నివృత్తినాఁ బ్రథమ పత్నీరత్నముల్ గూడి ని।
చ్చలుఁ గేళీరతి నొప్పెసంగు మనసాసక్తిన్ బ్రవృత్తిన్ సతిన్।
గలనైనన్ గనఁబోఁడు పూర్వపుసరాగంబెల్లఁ బోద్రోసి యీ।
వలపేరీతి జనించెనో యెఱుఁగ దేవా! భక్తరత్నామణీ॥

మ॥ కరుణాళుండనటంచుఁ బ్రార్థనల సాకల్యంబు నాలించు బున్।
దొరవంచున్ గనుమిన్న వించితిని నన్నున్ సైపుమీ యింతకున్।
బరువైనన్ మరి రెండుకోర్కెలను దెల్పన్ గోరితిన్ వానితో।
వరదా! గ్రంధసమాప్తియయ్యెడిని దేవా! భక్తరత్నామణీ॥

శా॥ నాతమ్ముల్ తలిదండ్రులున్ సతియు నానాబంధు వర్గంబుఁ ద।
జ్జాతుల్ గూడ భవద్గుణాను మహిమాసంకీర్తనల్ బ్రోద్గులన్।
ఖ్యాతింబుచ్చి యనంతరంబు ధృతి నీయందైక్యముం బొందఁగా।
నోతండ్రీ! వరమీయ వేడెదఁ గృపాళూ! భక్తరత్నామణీ॥

స్వస్త్యస్తు.

మ॥ ధరణీ నాధుని దేవునిన్ గురుని సందర్శింపఁ గాఁబోవుచో।
నరుగన్ గూడదు రిక్తహస్తముల నంచాలించి యీమాలికన్।
వరదా గూర్చితి! నీపదాబ్జములవాంఛన్ జేరుచో; దీనినా।
తరుణేందు ప్రభముదాల్చుమయ్య పరమాత్మా! భక్తరత్నామణీ॥

మ॥ అలఘు శ్రీతుళగాన్వయోద్భవుఁడ నార్య శ్రేణి యాశీస్సులన్
గలకాలంబును గోరువాఁడ నిబిడాంధప్రీయుఁడన్ వెంకటా।
చలసంజ్ఞుండ భవద్విధేయుఁడను నాచంద్రార్కముల్ ప్రేమ మ।
త్కృతులన్ పద్దిలఁ జేయునే సుజనబంధూ! భక్తరత్నామణీ।

మ॥ ధృతిఁ బంచోత్తమదినముల్లసహస్రాశకమందే గంగ శ్రీశార్వరిన్।
తతవైశాఖపు శుక్లపక్షమున నుత్పల్లీల నేకాదశిన్।
వితతోత్సాహమునన్ ముగించితిమి భవద్వృత్తాంతమీమాపురన్
శతకంబయ్యెను నైకొనంగదె మహేశా! భక్తరత్నామణీ।

శ్రీ పరమేశ్వరార్పణమస్తు.

13440